నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023



## మాతృత్వానికి.. మరింత చేరువ

- గాంధీ దవాఖానలో ఐవీఎఫ్ సంతాన సాఫల్య కేంద్రం
- ప్రారంభించిన హోంమంత్రి మహమూద్ అలీ

రాష్ట్రంలోనే తొలిసారిగా గాంధీ దవాఖానలో రూ.5 కోట్ల వ్యయంతో అత్యాధునిక అంతర్జాతీయ సాంకేతిక ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) సంతాన సాఫల్య కేంద్రంను ఆదివారం ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, టీఎస్ఎంఎస్ఐడీసీ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు తదితరులు.

- బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 8



## కొంచెం ఇష్టం కొంచెం కష్టం

సెంటర్ స్ప్రెడ్‌లో..

- ఆహ్వానిస్తూ.. ఆపై అవమానిస్తూ..
- చేరికలపై కమలం పార్టీ దాగుడుమూతలు
- సిద్ధాంతాలకు తిలోదకాలు.. వివాదాస్పద వ్యక్తులతో చేరికలు
- గ్రేటర్ బీజేపీలో విభిన్న రాజకీయ చిత్రాలు

# సుజలం.. సఫలం..

- ఔటర్ ప్రాజెక్టుతో దాహార్తి దూరం
- ఇప్పటికే ఫేజ్-1 కింద 193 గ్రామాలకు సమృద్ధిగా తాగునీరు
- కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల దాహార్తికి.. రూ.1200 కోట్లతో ఫేజ్-2 పనులు
- నేడు 23 రిజర్వాయర్లు ప్రారంభం
- ముఖ్యఅతిథులుగా మంత్రులు సబితారెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు

*మహానగర దాహార్తికి ఇక దిగులే లేదు.* బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోర్‌సిటీతో పాటు శివారు ప్రాంతాలకూ పుష్కలంగా తాగునీరు అందనున్నది. ఔటర్ లోపల మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు తాగునీటిని అందించేందుకుగానూ జలమండలి రూ. 1200కోట్లతో ఓఆర్ఆర్ ఫేజ్-2 పనులు చేపట్టింది. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మేడ్చల్, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో రెండు ప్యాకేజీలుగా విభజించి యుద్ధప్రాతిపదికన చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగానే 23 చోట్ల రిజర్వాయర్లను సోమవారం మంత్రులు మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 ప్రాజెక్టు పూర్తై రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే 6.32 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది.

– సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..






## చందమామ ఉత్సాహం

క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు గచ్చిబౌలి స్టేడియంలో గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్-2023 ఆదివారం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

- శేరిలింగంపల్లి, అక్టోబర్ 8

## ట్రాఫిక్ చిక్కుల్లేకుండా..

- ఓఆర్ఆర్ లోపల మెరుగైన రోడ్ నెట్ వర్క్
- లింకు రోడ్లతో రేడియల్ రోడ్లకు అనుసంధానం
- నిధుల కొరత లేకుండా హెచ్ఎండీఏ రోడ్ల నిర్మాణం

12





నేరేడ్‌మెట్ డివిజన్ మధురానగర్ కాలనీలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న మహిళా నాయకులు

## మల్కాజిగిరిలో మహిళా శక్తి

స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లోకి.. మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో చేరికలు

సెంటర్ స్ప్రెడ్‌లో..